క్లుప్తంగా

మత్తు పదార్థాలను నియంత్రించాలి



డిచ్‌పల్లి: మండలంలో మత్తు పదార్థాలను నియంత్రించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ మండల కార్యదర్శి మురళి డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఆయన డిచ్‌పల్లి ఎస్సై ఎండీ షరీఫ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మురళి మాట్లాడుతూ.. మండలంలో గంజాయి ఇతర మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత అలవాటు పడుతున్నారని, ఇందుకు మత్తుపదార్థాలు విరివిగా దొరకడమే కారణమని పేర్కొన్నారు. మత్తుపదార్థాల నియంత్రణకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. నాయకులు గణేష్, సాయిబాబా, మోహన్, శ్రీరాము, రాజేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

వేతనాల కోసం నిధులు కేటాయించాలి



నిజామాబాద్ సిటీ: రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశ వలంటీర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ప్రకటించి, వచ్చే బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని సీఐటీయూ నాయకులు కోరారు. నగరంలోని రూరల్ ఎమ్మెల్యే, అర్బన్ ఎమ్మెల్యేల ఇంటివరకు ఆశలు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. ఆశల వేతనాలపై ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. సంఘ ప్రతినిధులు సుకన్య, రేణుక, రమ, బాలమణి, శోభ, సిహెచ్ నర్స్, రాధా, చందన, స్వప్న, లలిత, బాలమణి, రాజకల, రేఖ, తనుజ, శ్యామల, సబిత, ఇంద్ర, సాహిర, వహీదా పాల్గొన్నారు.

ముగిసిన క్రీడోత్సవాలు



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కాకతీయ ఒలంపియాడ్ పాఠశాలలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న క్రీడోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈసందర్భంగా వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే సంక్రాంతి పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు విద్యార్థినివిద్యార్థులు నిర్వహించిన నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్ రామోజీరావు, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రాజెక్టుల ప్రదర్శన



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని అభ్యాస ద స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన అన్ని సబ్జెక్టుల ప్రాజెక్టు ప్రదర్శనలు ఆకట్టుకున్నారు. కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ పాల్గొని, ప్రారంభించారు. డీఈవో మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై చేసిన ప్రాజెక్టులు బాగున్నాయని, ఇదేవిధంగా కృషి చేస్తే మంచి స్థాయికి ఎదుగుతారన్నారు. స్కూల్ కరస్పాండెంట్ చెన్న అన్నపూర్ణ, డైరెక్టర్ శ్రీనివాస్, శ్రీకాంత్, హెచ్‌ఎం మాధవి తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ

నిజామాబాద్ అర్బన్: ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాకు చెందిన విద్యార్థి బోస్లే శివమణి ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. శివమణి శ్రీ నూతన వైశ్య పాఠశాలలో విద్యనభ్యసిస్తోంది. అలాగే జిల్లా స్థాయి నుంచి ముగ్గురు విద్యార్థుల ప్రదర్శనలు ఒక టీచర్ ప్రదర్శన సౌత్ ఇండియా స్థాయికి ఎంపికైంది. ఈనెల 21నుంచి 26 వరకు పుదుచ్చేరిలో జరిగే సౌత్ ఇండియా లెవెల్ సైన్స్ ఫెయిర్‌లో వారు పాల్గొననున్నట్లు జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్ తెలిపారు. ఈసందర్భంగా వారిని డీఈవో అశోక్, జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్ అభినందించారు.

కేజీబీవీ తనిఖీ

సిరికొండ: మండలంలోని సర్పల్లి తండా జీపీలోని కేజీబీవీ(కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయం)ని శుక్రవారం తహసీల్దార్ రవీందర్‌రావు, ఎంఈవో తనిఖీ చేశారు. పాఠశాలలోని వంట సరుకులను, కూరగాయలను పరిశీలించారు. భోజనానికి నాణ్యమైన సరుకులను వినియోగించాలని తహసీల్దార్ సిబ్బందిని ఆదేశించారు.



నర్సింగ్‌పల్లిలో ఇందూరు తిరుమలలో క్యూలైన్‌లో భక్తులు



జెండా బాలాజీ ఆలయ ఆవరణలో గరుడసేవ నిర్వహిస్తున్న భక్తులు



ధర్మారం(బి) వేంకటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



జెండాబాలాజీ ఆలయంలోని స్వామివారి మూలవిరాట్

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి



డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో..

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శుక్రవారం ప్రజలు వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు ఆయా నియోజకవర్గాల్లోని వైష్ణవ ఆలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చి, ఉత్తర ద్వారం ద్వార స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించరారు. అంతకు ముందు అర్చకులు ఆలయాల్లోని మూలవిరాట్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఉత్సవ విగ్రహాలను సైతం ప్రత్యేక అలంకరణ చేసి, పూజలు నిర్వహించారు. అలాగే వేంకటేశ్వర, శ్రీరామ, లక్ష్మీనారాయణస్వామి వార్ల ఆలయాల్లో కుంకుమార్చనలు, అభిషేకాలు, హోమాలు, పల్లకీసేవ కార్యక్రమాలు నిర్వహించారు. పలు ఆలయాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. పలువురు దాతలు భక్తులకు ప్రసాదం, అన్నదానం వితరణ చేశారు. అలాగే తిరుమల తిరుపతిలోని శ్రీవారిని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ దంపతులు, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి దంపతులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు దర్శించుకున్నారు.



డిచ్‌పల్లి ఏడో బెటాలియన్‌లో..



మైలారం వేంకటేశ్వరాలయంలో..



తొర్లికొండ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..



కొండూర్ రామాలయంలో పల్లకీ సేవ



ఉత్తర తిరుపతి క్షేత్రంలో పూజలు నిర్వహిస్తున్న గణపతి సచ్చిదానందస్వామీజీ





ఉత్తర తిరుపతి క్షేత్రంలో భక్తుల క్యూలైన్.. స్వామివార్ల కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు



తిరుమలలో కుటుంబసభ్యులతో ఎమ్మెల్యే భూపతిరెడ్డి



జిల్లా కాంగ్రెస్ నాయకులు



అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ దంపతులు



ఉత్తర తిరుపతి క్షేత్రంలో జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు దంపతులు

సంక్షిప్తం

చిట్టిబాబు వ్యాఖ్యలు సరికాదు

జక్రాన్‌పల్లి: రజకులపై సినీ నటుడు చిట్టిబాబు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, తీవ్రంగ ఖండిస్తున్నామని మండల రజక ఐక్య వేదిక సభ్యులు స్పష్టం చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిట్టిబాబు వెంటనే రజకులకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. నాయకులు జగడం పోశన్న అభిమన్యు, భూషణ్, శ్రావణ్, వెంకటేష్, సురేష్, నవీన్, తరుణ్, మోహన్, వెంకటేష్, భాస్కర్ పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ల అందజేత

ఇందల్వాయి: మండలంలోని గన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు శుక్రవారం హైదరాబాద్‌కి చెందిన ఎస్అండ్‌పీ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఏడు కంప్యూటర్లు, ఒక ప్రొజెక్టర్‌ను అందజేశారు. సంస్థ ఉద్యోగి, పాఠశాల పూర్వ విద్యార్థి కుంట రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీఈవో కార్యాలయంలో..

నిజామాబాద్ అర్బన్: నగరంలోని డీఈవో కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను డీఈవో అశోక్ ఆవిష్కరించారు. నాయకులు లాల్ సింగ్, సుభాష్, నవీన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

మోపాల్: మోపాల్ గ్రామశివారులోగల ప్రెసిడెన్సీ ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్నం సాత్విక్, భవ్య శ్రీరెడ్డి ఇటీవల జరిగిన జాతీయస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈసందర్భంగా వారిని పాఠశాల చైర్మన్ శమంతా, డైరెక్టర్ నల్ల శ్రావ్య శుక్రవారం అభినందించారు. ప్రిన్సిపాల్ పవన్‌కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మణ్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు గ్రామంలో పలువురు బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి పంపిణీ చేశారు. నాయకులు బాకారం సంతోష్, కుందేళ్ల శ్రీనివాస్, సాయిలు, కిష్టరెడ్డి ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేత

ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ దిబ్బ రాజమణికి వైద్య చికిత్స నిమిత్తం రూ.2లక్షల ఎల్‌వోసీని శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మంజూరు చేయించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

నిజామాబాద్ నాగారం: నగరంలో శుక్రవారం ఆరోగ్య చైతన్య వేదిక ఆధ్వర్యంలో తేజ ఆస్పత్రి సహకారంతో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా జడ్జి కుంచాల సునీత ఆవిష్కరించారు. వేదిక వ్యవస్థాపకులు, రాష్ట్ర కన్వీనర్ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, జిల్లా మానసిక వైద్య నిపుణులు రవితేజ ఇన్నమూరి, సంస్థ డివిజన్ కన్వీనర్లు శంకర్, యాదమ్మ, మోహన్, ప్రవీణ్ రెడ్డి రాజేందర్, స్వామి, విమలేశ్వరి, సురేందర్, నాగేందర్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



జక్రాన్‌పల్లి: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఏఎస్సై సునీల్‌కుమార్ తెలిపారు. మండలంలోని గాంధీనగర్‌లో శుక్రవారం ఆయన వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఏఎస్సై మాట్లాడుతూ.. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపరాదని సూచించారు. అతివేగం, మద్యం తాగి వాహనం నడపవద్దని తెలిపారు. సిబ్బంది శ్రవణ్‌కుమార్, రవితేజ, ప్రశాంత్, నవీన్, రాములు, తిరుపతి ఉన్నారు.

జాతీయ భావజాలాన్ని అలవర్చుకోవాలి

తెయూ(డిచ్‌పల్లి): విద్యార్థులు జాతీయ భావజాలాన్ని అలవర్చుకుని దేశభక్తితో ముందుకు సాగాలని ఏబీవీపీ ఇందూర్ విభాగ్ సంఘటన మంత్రి రాజు సాగర్ సూచించారు. తెలంగాణ యూనివర్సిటీ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖేల్ ఉత్సవ్‌లో భాగంగా శుక్రవారం క్రికెట్, కబడ్డీ ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మ్యాచ్‌లను ప్రారంభించారు. ఏబీవీపీ అంటే ఉద్యమాలే కాదని, విద్యార్థులను అన్ని రకాలుగా ప్రోత్సహించే సంస్థ అని పేర్కొన్నారు. సాయికుమార్, సభ్యులు మోహన్, అశోక్, తరుణ్, నాగరాజు, సమీర్, అక్షయ్, లెనిన్, రాకేష్, నవీన్ పాల్గొన్నారు.

18లోపు పెండింగ్ పనులు ప్రారంభించాలి



నిజామాబాద్ సిటీ: కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు చేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టర్లు పెండింగ్ పనులను ఈనెల 18లోపు ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ సూచించారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలోగల కమిషనర్ చాంబర్‌లో శుక్రవారం ఆయన మున్సిపల్ కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కాంట్రాక్టర్లు తమకు బిల్లులు రావడం లేదని, పనులు ఎలా చేయమంటారని వాపోయారు. పనులు చేసిన ప్రతి కాంట్రాక్టరుకు బిల్లులు వస్తాయని కమిషనర్ హామీ ఇచ్చారు. ఇంజినీర్ మురళీమోహన్ రెడ్డి, ఇనాయత్ కరీం,ముస్తాక్ అహ్మద్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

నేడు మాధవరావు సంస్మరణ సభ

నిజామాబాద్ సిటీ: ప్రముఖ న్యాయవాది, హక్కుల నాయకుడు గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ శనివారం ఉదయం ఎల్లమ్మగుట్టలోని ఆయన స్వగృహంలో నిర్వహించనున్నట్లు ఆకుల పాపయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధులు, న్యూడెమెక్రసీనాయకులు, కుటుంబసభ్యులు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,400	వెండి(కిలో)	95,500
22 క్యారెట్స్	74,185	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	70	100	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	60	100	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	40	60
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	70	100
మెంతికూర	25	50	చామగడ్డ	50	80
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	గేమ్ ఛేంజర్(తెలుగు)-7.15,10.35, 2.15,5.45,9.15
స్క్రీన్-2	గేమ్ ఛేంజర్(తెలుగు)-7.45,11.15, 2.45,6.15,9.50
స్క్రీన్-3	గేమ్ ఛేంజర్(తెలుగు)-8.10,11.45, 3.15,6.45,10.15

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గేమ్ ఛేంజర్(తెలుగు)-4.30, 8.00,11.30,3.00,6.30,10.00
స్క్రీన్-2	గేమ్‌ఛేంజర్(తెలుగు)- 5.30,9.00, 12.30,4.00,7.30,11.00
స్క్రీన్-3	గేమ్ ఛేంజర్(తెలుగు)- 5.10,8.40, 12.10,3.40,7.10,10.40
స్క్రీన్-4	గేమ్ ఛేంజర్(తెలుగు)- 4.00,7.30, 11.00,2.30,10.25 పుష్ప-2(తెలుగు)- 6.00
లలితామహల్	గేమ్ ఛేంజర్(తెలుగు)
దేవి	గేమ్‌ఛేంజర్(తెలుగు)
నటరాజ్	గేమ్ ఛేంజర్(హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

విద్యాసంస్థల్లో ఘనంగా సంక్రాంతి సంబురాలు





నగరంలోని రెయిన్‌బో పాఠశాలలో పతంగులతో విద్యార్థులు.. లిటిల్ ఛాన్స్ పాఠశాలలో..



కాలూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో..



ముదక్‌పల్లి పాఠశాలలో ముగ్గుల పోటీలు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలు, కళాశాలల్లో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు పతంగుల పోటీలు నిర్వహించారు. పాఠశాలల ఆవరణల్లో బాలికలు వివిధ రంగులతో వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు గాలిపటాలు పంపిణీ చేశారు. ముగ్గులు, పతంగుల పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



శంకర్ భవన్ పాఠశాలలో..

అంతకుముందు పాఠశాలల ఆవరణల్లో బోగి మంటలు వేశారు. అనంతరం సంక్రాంతి వేడులను ఉత్సాంహంగా నిర్వహించారు.



కోటగల్లిలో ముగ్గులను పరిశీలిస్తున్న అధికారులు



రామకృష్ణ విద్యానికేతన్ పాఠశాలలో...



ధర్పల్లిలో హరిదాసు వేషధారణలో విద్యార్థులు



మాణిక్ భవన్ పాఠశాలలో..



కలిగోట్ గ్రామంలో..



సిర్‌పూర్ పాఠశాలలో..